# కర్తవ్యం

''ఏవిటే, ఇంత ఆలస్యమయింది?''

తెల్లవారుఝాము నుండి సాయంత్రం దాకా ఆమె శరీరం అలసిపోయివుంది. మనస్సు అలసిపోయి రెండేళ్ళు దాటింది. జవాబివ్వకపోతే అతను ఊర్కోడు. యాంత్రికంగా సమాధానమిచ్చింది. ''ఆఫీసులో పని వత్తిడి ఎక్కువగా వుంది. అక్కడే ఓ అరగంట ఆలస్యమయింది. బస్సులు దొరకలేదు. దొరికి వచ్చేసరికి ఈవరయింది'' అని.

''ఏదో సాకు!''

''గవర్నమెంటు ఆఫీసుల్లో పనిచేసే వాళ్ళకేం తెలుస్తుంది, ప్రైవేటు కంపెనీల్లో పని గురించి!''

''అంటే మేం ప్రభుత్వోద్యోగులం పనిచేయటం లేదనా?''

''అది నేను చెప్పక్కర్లేదు, ఎవరినడిగినా చెప్తారు''

''నోర్మూసుకో. అనవసరపు వాగుడు వాగకు''

రేఖ అతని వంక విరసంగా చూసింది. మారు మాట్లాడకుండా భుజానున్న బ్యాగు సోఫాలో పడేసి, లోపలికెళ్ళింది. ముఖం కడుక్కుని చీర మార్చుకుని వచ్చింది.

''కాఫీ కలిపేదా?''

''కలుపు. ఎప్పుడు కొంపకు తగలడతావా, కాఫీ కలిపి ఎప్పుడు ఇస్తావా అని ఎదురు చూస్తున్నాను''

''అంత ఎదురుచూడడమెందుకూ? కలుపుకొని తాగొచ్చుగా!''

''నావల్ల కాదు. నిన్ను కట్టుకుంది ఎందుకు?''

''కాఫీ కలపటానికీ, వంట చేయటానికీ అయితే వంటమనిషినే పెట్టుకోవచ్చు. పెళ్ళామక్కర్లేదు''

''వాగుడు ఆపి, కాఫీ కలుపుకునిరా. గొంతు ఆర్చుకుపోతోంది''

రేఖ కాఫీ కలుపుకొని తీసుకువచ్చింది. రాజారావు 'ఫ్ఛ్ ఫ్ఛ్' అని శబ్దం చేసుకుంటూ కాఫీ బాగా తాగసాగాడు.

'పంది!' అనుకుంది ఆమె. అలా ఎవ్వరైనా తినేటప్పుడు కానీ, తాగేటప్పుడు కానీ నోటితో శబ్దం చేస్తూవుంటే రేఖకి మండిపోయేది. పెళ్ళయిన కొత్తలో ఆమె ఆ విషయం అంతగా పట్టించుకోలేదు. భర్త ప్రవర్తన పట్ల విరక్తి మొదలయ్యాక ఆమెకు మొగుడిలోని అవలక్షణాలన్నీ కనపడసాగాయి. భర్త ప్రేమగా వుంటే, తనకు నచ్చని చిన్న చిన్న విషయాలు ఏమైనా వున్నా కానీ ఆమె పట్టించుకుని వుండేది కాదు, సర్దుకుపోయేది. ఓ మనిషి మీద మనసులో ఏహ్యం ఏర్పడిన తరువాత చిన్న చిన్న విషయాలు కూడా పెద్దవిగా కనపడతాయి.

''జీతం వచ్చిందా?''

ఆమె జవాబివ్వలేదు.

''నిన్నే అడిగేది. జీతం వచ్చిందా?''

''వచ్చింది''

''మరి ఇవ్వవేం? నేను నోరుతెరిచి అడగాలా?''

రేఖ మారు మాట్లాడకుండా బ్యాగులో నుండి డబ్బు తీసి ఇచ్చింది.

''వంద తక్కువయిందేం?'' అడిగాడతను, డబ్బు లెక్కపెట్టుకుని.

''మా కొలీగ్ పెళ్ళి. అతనికేదయినా ప్రెజెంటేషన్ ఇవ్వాలి. అందరూ తలా వందా కాంట్రిబ్యూట్ చేస్తుంటే నేను ఇవ్వాల్సి వచ్చింది''

''చెప్పకు. మీ నాయనకు మందులు కొనుక్కుని వెళ్ళివుంటావు. అందుకే ఆలస్యం కూడా అయింది''

> రాత్రి భోజనాలయ్యాక, అలసిపోయి మంచంమీద ఒరిగిపోయింది రేఖ. లెక్కలన్నీ చూసుకుని, గుణించుకుని, చివరకు సంతృప్తి పడి భార్య పక్కన మంచమెక్కాడు రాజారావు. ఆమె అతన్ని పట్టించుకోకుండా నిద్రకుపక్రమించింది. భార్య ఇచ్చిన డబ్బూ, పెట్టిన భోజనం అతనికి సంతృప్తినిచ్చాయి. మరో కోరిక కలిగింది. ఆమె భుజంమీద చెయ్యేసి కుదిపాడు.

''జన్మలో బుద్ధి తిన్నగా ఆలోచించి వుండదు''

''బుద్ధి లేకుండా మాట్లాడకు. మొగుడన్న గౌరవం లేదు''

''మొగుడయినంత మాత్రాన స్పెషల్ గౌరవాలేం లభించవు. మనిషి ప్రవర్తన, మనసును బట్టే ఏ మనిషికయినా గౌరవం లభించేది''

''మాటకు మాట చెప్పొద్దని నీకు వందసార్లు చెప్పాను''

''భార్యకు గౌరవమిచ్చి మాట్లాడమని నేనూ వందసార్లు చెప్పాను''

''నీతో మాట్లాడటం నాదే బుద్ధితక్కువ''

''ఇవాళ మాట్లాడిన మాటల్లో అదొక్కటే సరయిన మాట''

అతను ఆమెవంక కోపంగా చూశాడు. ఆమె ఖాళీ కాఫీకప్పులు తీసుకుని వంటింట్లోకి వెళ్ళిపోయింది. మళ్ళీ డ్యూటీ మొదలు. విసుగ్గా వుంది ఆమెకి. పెళ్ళిలో 'సఖ్యం సాప్త పదీనాం' అనుకుంటూ నడిచారు. పెళ్ళయాక ఒకే గూటిలో వుంటున్నా మనసులు దూరంగా పోసాగాయి.

అతను భార్య జీతం పక్కన పెట్టుకుని లెక్కలు చూసుకోసాగాడు. ఆమె మనసు ఆలోచనలో పడిపోయింది.

★★★


అతని జీతంలో పైసా ఇంటికి రాదు. జీతంలో సగం ప్రావిడెంట్ ఫండ్‌కు కాంట్రిబ్యూట్ చేస్తాడు. మిగిలిన సగం ఫ్లాటు కొనుక్కున్నందుకు ఇన్‌స్టాల్‌మెంట్ కింద అప్పు తీర్చటానికే సరిపోతుంది. అతని పైఖర్చు, ఇంటిఖర్చు ఆమె జీతంలోనే గడవాలి. అందులోనే అతని తల్లికివ్వాల్సిన రెండువేలూ ఇవ్వాలి. మిగిలిన ఆరువేలలో ఎలక్ట్రిసిటీ బిల్లులు, ఫ్లాట్ మెయింటెనెన్స్ ఛార్జీలు, ఆమె బస్సు ఛార్జీలకూ మిగతా ఖర్చులకూ ఇవ్వాల్సిన మూడొందలూ- అన్నీ ఆమె జీతంలోనే.

అతను అంతకుముందు పనిచేసిన సీటులో పైసంపాదన బాగానే వుండేది. కనీసం నెలకు రెండుమూడు వేలయినా దొరికేది. ఆ ధైర్యంతోనే అతను ప్రావిడెంటు ఫండుకు అధికమొత్తం కాంట్రిబ్యూట్ చేయటం మొదలెట్టాడు. ఆపైన ఫ్లాటుకోసం తీసుకున్న లోను తీర్చటానికి పదిహేనేళ్ళ వెసులుబాటు వున్నా, పదేళ్ళలోనే ఫ్లాటు సొంతమై పోవాలని ఇ.ఎమ్.ఐ అధికంగా కట్టడానికి అంగీకరించాడు. అయితే, పరిస్థితులు ఎప్పుడూ ఒకే పద్ధతిలో వుండవు. ఆఫీసులో అందరూ లంచాలు తీసుకుంటారు. రాజారావు పీడించి తీసుకునే వాడు. సామాన్యంగా జనం అడిగినంత డబ్బూ చెల్లించి పనులు చేయించుకుపోతారు కానీ, ఓసారి రాజారావుకు ఓ మొండి

ఘటంతగిలింది. పనిచేసి పెట్ట ానికి లంచం అడుగుతున్నాడని రాజారావుపై తని పైఆఫీసరుకు ఫిర్యాదు చేశాడా వ్యక్తి. లంచంలో భాగం ఆఫీసరుకూ వుంటుంది. ఆ రిపో చేసిన వ్యక్తికి పై వర్గాల్లో బాగా పలుకుబడి వుంది. ''వచ్చిన మనిషెవరో తెలుసుకోకుండా, లంచం అడిగేయటమేనా?'' అని రాజారావుని చీవాట్లేశాడు ఆఫీసరు. తను మహా నిజాయితీపరుడైన అధికారినని రుజువు చేసుకోటానికి రాజారావుని మరో సీట్లోకి మార్చాడు.

ఆ సీటులో పైసా డబ్బు రాదు. జనంతో సంబంధం లేని సీటది. అలా రాజారావు పరిస్థితి ఇరకాటంలో పడిపోయింది. అందుకే ఆమె జీతమంతా ఇవ్వకపోతే అతనికి కో మొస్తుంది. 'చచ్చు ప్రయివేటు కంపెనీ ఉద్యోగం పై రాబడికి అవకాశమే లేదు' అనుకునేవాడు. తనసలు ఆమెనెందుకు పెళ్ళి చేసుకున్నాడో పెళ్ళయింతర్వాత మర్చిపోయాడు రాజారావు.

తల్లికివ్వాల్సిన రెండువేలు ఎగ్గొట్టే ప్రయత్నం చేశాడు అతను. అందుకు కారణం రేఖ



జీతంతో సర్దుబాటు కాకపోవడమొకటి. రెండోది 'అసలు ఎందుకివ్వాలి?' అనే మనస్తత్వం. ఆదాయం సరిపోవటం లేదుకదా అని ప్రావిడెంటు ఫండు కాంట్రిబ్యూషన్‌కు తగ్గించటం అతనికిష్టం లేదు, ఏ గా, భవిష్యత్తు ఎలా వుంటుందో ఎవరు చెప్పగలరు! డబ్బు విషయంలో జాగ్రత్తగా వుండాలి. అతనికి ఒక్క చెడు అలవాటూ లేదు. బయట చాయ్ కూడా తాగడు. మొదట్లో రేఖ అతని ఆకర్షణలో పడటానికి అదో కారణమైంది. అతని తల్లి రుక్మిణమ్మ నెల నెలా రెండు వేలూ ఇవ్వకపోతే ఊరుకునే ది కాదు. వచ్చి కొడుకుతో పోట్లాట పెట్టుకునేది. అతను పెద్ద కొడుకు.

తండ్రి రిటైరు కాకుండానే కాన్సరుతో పోయాడు. అతని అక్క పెళ్ళి తండ్రి గ్రాట్యుటీతో అయింది. చెల్లెలి పెళ్ళి చేయాలి. తమ్ముడింకా చదువుతున్నాడు. కొద్ది డబ్బు మాత్రం బాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లలో వుంది. దానిమీద వచ్చే వడ్డీ, తల్లి కొచ్చే ఫ్యామిలీ పెన్షన్‌తో వాళ్ళు కష్టంగానే జీవితం గడుపుతున్నారు. అందుకే తల్లితో కలిసివుంటే తన జీవితానికి ఎదుగూ బొదుగూ వుండదని అతను త్వర

లోనే గ్రహించాడు. తల్లికి చెప్పకుండా అప్పుచేసి ఫ్లాటు కొన్నాడు. తను వేరే వుంటానని తల్లితో అన్నప్పుడే ఆమె గయ్యిమని లేచింది.

''నువ్వు వేరే వెళ్తే ఈ సంసారం ఎవరు సాకుతారనుకున్నావురా?'' అంది.

''నేను సాకుతానని నీకేమన్నా రాసిచ్చానా?''

''నౌకరీ దొరక్క బలాదూరుగా తిరుగుతూండే వెధవవి నువ్వు. మీ నాన్న పోతే దయతల్చి ఆ ఉద్యోగం నీకిచ్చారు. మొగపిల్లవాడివి నువ్వు సంసారాన్ని పైకి తీసుకు వస్తావనే అక్కకు కాకుండా నీకా ఉద్యోగం వచ్చేట్టు రాయించాను. తమ్ముడి చదువు పూర్తికాలేదు. చెల్లెలి పెళ్ళి చేయాలి. నీ దారి నువ్వు చూసుకుంటే, ఇవ్వన్నీ ఎవడు చేస్తాడురా? తండ్రి ఉద్యోగం చేస్తున్న వెధవ్వి, చచ్చినట్టు తండ్రి బాధ్యతల్ని మొయ్యాలి''

''మీతోపాటు నేనుండలేను. కావాలంటే నెలకింతని డబ్బిస్తాలే''

ఆమెకు తెల్సు కొడుకు సంగతి. పట్టు బలవంతాన అతన్ని తన దగ్గర వుంచుకోలేదు.

''సరే, ఎంతిస్తావో చెప్పు''

''వెయ్యి''

''వెయ్యా! నన్ను తగలబెట్టడానికి కట్టెలక్కూడా రాదు ఆ డబ్బు! మూడువేలివ్వు''

''నావల్ల కాదు. రెండు వేలిస్తాను. నువ్వు అరిచి గీపెట్టినా అంతకంటే పైసా ఇవ్వను'' అంటూ ఎదురుగా వీధిలోకి వెళ్ళిపోయాడతను. తండ్రి ఉద్యోగం చేస్తున్నాడన్న న్యూనతాభావం ఉంది అతనిలో. అందుకే ఆ డబ్బయినా ఇవ్వటానికి అంగీకరించాడు.

తల్లీ కొడుకుల మధ్య ఈ వాగ్వివాదం చూసి రేఖ భయపడిపోయింది, తనేమన్నా చెప్పి కొడుకు మనసు మార్చేసిందేమోనని అత్తగారు అనుకుంటుందేమోనని.

''నాకేం తెలియదు అత్తయ్యా. నేనేం చెప్పి చేయించలేదు'' అంది.

''నా బంగారం మంచిదయితే కదమ్మా. నిన్ను గురించి అనుకోవటానికి! వాడి సంగతి నాకు తెల్సు. కని పెంచి పెద్ద చేసినదాన్ని. పక్కా స్వార్థపరుడు. నువ్వయినా జాగ్రత్తపడు తల్లీ'' అంది రుక్మిణమ్మ.

అత్తగారి మాటలు విని ఆమె ఆశ్చర్యపోయింది. ఏ తల్లయినా కొడుకు గురించి అలా ఎవరికీ చెప్పదు. వేరుగా వెళ్తానన్నందుకు కోపంతో అందేమోననుకుంది. రాజారావుతో అప్పుడు స్వల్ప పరిచయం అలాంటిది. ఆమె పుట్టి పెరిగిన వాతావరణం కూడా అత్తగారి మాటల్ని జీర్ణించుకునేట్లు చేయలేదు.

**కాకాని చక్రపాణి**

రేఖ మొదటిసారిగా రాజారావును చూసింది, తన పెత్తల్లి కూతురి పెళ్ళికి విజయవాడ వెళ్ళిన ప్పుడు. తన తల్లీ, తండ్రితో ఆమె కూడా వెళ్ళింది. తన పెత్తల్లి భర్తకు అతను మేనల్లుడు. అప్పుడే అతని దృష్టి ఆమెపై పడిం . రేఖ అంత అంద మైంది కాకపోయినా చ డటానికి బాగానే వుంటుంది. చామన చాయ రాజారావుకు ఆమె లో కనిపించిన ఆకర్షణ ఆ ఉద్యోగం, నెలకు సుమారుగా తొమ్మిది వేలు చ్చే జీతం. ఓ వెయ్యి రూపాయల కట్లు పోయిన ఎనిమిది వేలయినా నికరంగా ఆదాయం వుంటు ది కదా!

తిరిగి హైదరాబాదు చ్చాక రాజారావు వాళ్ళింటికి నాలుగైదు సా వచ్చాడు. ఒకటి రెండు సార్లు స్వీట్లు, పళ్ళు, లు కూడా తీసుకొ చ్చాడు. ''ఎందుకయ్యా, ఇవన్నీ తీసుకొస్తు న్నావు?'' అని రేఖ తండ్రి మారావు అడిగాడు కూడా.

''పెద్దల్నీ, దేవుణ్ణి సం ర్శించటానికి వెళ్ళిన ప్పుడు వట్టి చేతులతో వెళ్ళక డదంటారు'' అన్నా డతను నవ్వుతూ.

అతని మంచితనం, కలు గోలుతనం, పెద్దల్ని గౌరవించే తత్వం రామారా వుకు, అతని భార్య అరుంధతికీ చాలా బాగా న చ్చాయి. తమ మూడో కూతురు రేఖకు యోగ్యు యిన వరుడిలా కని పించాడు. పెద్దకూతుళ్ళి రికీ పెళ్ళి చేశాడు రామారావు. భర్తల ఉద్యో త్యా పెద్ద కూతురు చండీగఢ్‌లోనూ, రెండో కూతురు జామ్‌నగర్ లోనూ ఉంటారు. కనీసం ఈ కూతురికయినా హైదరాబాదులో సంబంధ చూస్తే తమ కళ్ళ ముందే వుంటుందని ఆశప రు వాళ్ళు. వాళ్ళకు మగపిల్లలు లేరు.

తమ అభిప్రాయాలను వాళ్ళెప్పుడూ తమ సంతానం మీద రుద్దలేదు. అందుకే, ముందుగా రేఖనడిగారు, ''రాజారావు గూర్చి నీ అభిప్రాయ మేమిటి?'' అని. రాజారా లో వంక పెట్టటానికి రేఖకేం కన్పించలేదు. మ పొడుగ్గా, పచ్చగా వుంటాడు. బి.ఏ. చదివాడు. గవర్నమెంటు ఉద్యోగం చేస్తున్నాడు. 'మంచి కుటుంబమనీ', 'పిల్లవాడికి ఏ పాడు అలవాట్లూ లేవ'నీ ఆమె పెత్తల్లి చెప్పింది.

అలా కుటుంబంలోని వాళ్ళందరూ అతని పట్ల సుముఖంగా వున్న తరుణంలో రాజారావు తల్లి రుక్మిణమ్మ వచ్చి, తన కొడుకు రేఖ అంటే ఇష్టప డుతున్నాడనీ, తమకు కానీ కట్నం అక్కర్లేదనీ, అయితే అతను పెద్దకొడుకు కావటాన చిన్నకొ డుకు చదువు చెప్పించాల్సిన బాధ్యతా, చిన్నకూ తురి పెళ్ళి చేయాల్సిన బాధ్యతా అతనిపైనే ఉన్నా యనీ, వాళ్ళకు ఇష్టమయితే తనకూ ఇష్టమేననీ చెప్పింది. ఈ కాలంలో కట్నం వద్దనే వరుడు లభిం చడం తన అదృష్టమనే భావించింది రేఖ. ఆ తర్వా తగానీ ఆమెకు తెలిసిరాలేదు, కట్నం లేకుండా తనని తను ఎందుకు పెళ్ళిచేసుకున్నాడో.

పెళ్ళయింది.

తల్లితో తాను వేరుపడుతున్నానని చెప్పినరోజు రాత్రి రేఖ భర్తను అడిగింది.

''అత్తయ్యతో అంత నిర్మొహమాటంగానా మాట్లాడేది! మామగారెలాగో పోయారు. శ్రీధ ర్‌కు చదువు చెప్పించటం, రాధ పెళ్ళి చెయ్యటం మన బాధ్యత కాదా? డబ్బిస్తే సరిపోతుందా?'' అం.

''నీకు తెలియదు. ఇక్కడే వున్నామంటే మన్ని దోచేస్తారు వాళ్ళు. మన సంసారం మనం చూసు కోనక్కర్లా? అయినా ఆమె నా తల్లి, వాళ్ళు నాతో బుట్టువులు. వాళ్ళ మంచి నాకంటే నీకే బాగా తెల్సా? నువ్వు మాట్లాడకు'' అన్నాడతను.

అయితే, విషయం తన దాకా వచ్చిందాకా ఆమెకు భర్త అంటే ఏమిటో తెలియలేదు. అతనికి డబ్బు సర్వస్వం. తన జీతమంతా అణాపైసలతో సహా అతని చేతిలో పోయాల్సిందే. పై ఖర్చుకి దయదల్చి ఏదో ఇస్తాడు. ఆ సంగతి తెలియని రేఖ పెళ్ళయిన కొత్తలో ఆఫీసులోని మిగతా కొలీగ్స్‌తో పాటు వెళ్ళి రెండు చీరలు కొంది.

''రెండు చీరలకు వెయ్యిరూపాయలం బుద్ధుండే ఖర్చు చేస్తున్నావా?'' అన్నాడతను లతనికి చూపి, జీతంలోని మిగతా డబ్బు అత చ్చినప్పుడు.

''వెయ్యేమిటి? ఒక్కోచీర రెండు, మూ వేలు ధరలో కూడా వున్నాయి''

''నా కొంప ఆర్పేస్తావు. నువ్వే ఖర్చు చే లన్నా ముందు నాకు చెప్పి చెయ్యి''

''పెళ్ళయి ఏడాదయినా ఒక్క చీర కొనలేదు''

''పెళ్ళికి నీకెన్నో చీరలొచ్చాయి. మరి రెండేళ్ళ దాకా కొనాల్సిన పనిలేదు. మనం ఖర్చుల వున్నాం. ఆలోచించి ఖర్చు పెట్టాలి''

''ఏవిటంత ఆలోచన! డబ్బు అనుభవించడాని కిగానీ, దాచుకోటానికి కాదు. ఇంత పిసినారి అని తెలిసుంటే మన పెళ్ళి అయుండేది కాదు''

''నీకింకో విషయం కూడా తెలీదు. నీ అంద చందాలు చూసి భ్రమించి నిన్ను నేను పెళ్ళిచేసుకో లేదు. నీ ఉద్యోగం చూసే నిన్ను పెళ్ళి చేసుకు న్నాను. జీతమంతా తగలెడితే ఊర్కోను''

రేఖకు డబ్బంటే అంత లక్ష్యం లేదు. జీత మంతా అతని చేతిలో పెట్టటానికి ఆమెకభ్యంత రమేం లేదు. తనని కించపరుస్తూ డబ్బుమని లాగా మాట్లాడటమే ఆమెకు బాధ కలిగించింది.


అయితే, ఆ మర్నాడు కానీ, ఆమెకు అతని లోని మరో సుగుణం బయట పడలేదు. కొన్న కొత్త చీరల్లో ఒకటి కట్టుకుని, ఆఫీసుకు బయలు దేరబోతూంటే అతనన్నాడు.


''ఏవిటా సింగారం! తెంగానే వాడేసుకో మేనా? ఆఫీసులో ఎవరిని ఆకర్షించటానికి?''

''చీరలు కొన్నదెందుకూ? ఆఫీసుకు వెళ్ళేది పనిచెయ్యటానికిగానీ, సరసాలకు కాదు''

''నువ్వు వేసే వేషాలు నాకు తెలియవు అను కోకు. మొన్న నేను మీ ఆఫీసుకు వచ్చేటప్పటికి పక్కసీటు నల్ల మొద్దు వెధవతో- వాడి పేరేమిటో - ఏమిటా ఇక ఇకలు, పక పకలు''

''ఆఫీసులో పనన్నాక కొలీగ్స్‌తో నవ్వుతూ





'మాట్లాడకూడదా? నువ్వు మీ ఆఫీసులో లేడీ కొలీగ్స్‌తో మాట్లాడవా?''

''నాకూ నీకూ సాపత్యమేమి టి? నువ్వు ఆడ దానివి, నేను మగాణ్ణి''

''మాట్లాడకు. కంపుకొడు తోందా నోరు'' అని విసురుగా ఆమె ఇంట్లోనుం వెళ్ళిపోయింది.

అప్పుడప్పుడు అతను సాయం త్రం ఐదు గంట లకల్లా ఆమె ఆఫీసుకు వచ్చే వా డు, గంట పర్మి షన్లో, అరగంట పర్మిషన్లో తీసుకుని. బస్సు కోసం నిరీక్షించకుండా హాయి గా స్కూటరెక్కి భర్తతో ఇంటికెళ్ళిపోవచ్చు అనే సంతోషం తరిగిపో వటానికి ఆమెకెక్కువ సమయం పట్టేది కాదు. ఓసారి, అతను రావటం చూ సి, తన కొలీగ్ సంధ్యతో మాట్లాడుతూ ఓ ఐదు నిమిషాలు నుంచుంది, ఆమె ఆఫీసు విష యాలేవో అడుగు తూంటే రాజారావును చూసి, మీ ఆయన వచ్చి చాలాసేపయినట్లుంది, వెళ్ళు. నిన్ను డిటెయిన్ చేసినందుకు నన్ను తిట్టుకుంటా డు'' అంది.

స్కూటర్‌మీద వెళ్ళేటప్పుడు అతనడిగాడు, ''ఏం చెప్తున్నావేం, నా గురించి నాన్తో?'' అని.

''ఎవరితో?'' అనడిగింది ఆమె పరధ్యానంలో.

''అదే మీ కొలీగ్, దాన్తో మాట్లాడుతుంటేగా నేనొచ్చింది కూడా గమనించకుండా పావుగంట కబుర్లు చెప్పావు''

''ఛీ. ఇంకెప్పుడూ పరాయి స్త్రీ గురించి 'అదీ ఇదీ' అని చెప్పకు. నీ కుసంస్కారం బయట పడే సుకోకు. కొలీగ్ అన్న తర్వాత మాట్లాడుకోటా నికి ఎన్నో విషయాలుంటాయి నీ గురించి చెప్పా ల్సిన పని నాకు లేదు''

అతని డబ్బు కాపీనం ఆమె భరించగలిగింది. తనపట్ల అతనికున్న అనుమానం భరించటం ఆమె శక్యం కాలేదు. అతను చూస్తుండగా మగవాళ్ళ తోనూ, ఆడవాళ్ళతోనూ- ఎవరితోనూ తను మాట్లాడకూడదు. అలా మాట్లాడకపోయినా అత నికి కోపమొచ్చేది.

ఓసారి అతని కొలీగ్ తన కూతురి బర్త్‌డే పార్టీకి పిల్చాడు. అతని కొలీగ్స్ చాలా మంది భార్యలతో పార్టీకి వచ్చారు. రాజారావు ఏమనుకుంటాడో అని ఆమె వాళ్ళతో అంత కలివిడిగా మాట్లాడ లేదు. ఇంటికి తిరిగి వచ్చేప్పుడు-

''ఏమిటంత మూగ మొద్దులా కూర్చున్నావు? మా కొలీగ్స్ తా ఏమ నుకుంటారు? రాజారావు భార్యకు కలి విడిగా వుండటం తెలీదని అను కోరా?'' అన్నాడు.

''నీతో వచ్చిన చిక్కు ఇదే ఎప్పుడు మాట్లాడాలో, ఎప్పుడు మాట్లాడకూ డదో రాసివ్వు. నీకు నచ్చిన పద్ధతే పాటి స్తాను''

''సభ్యత ఒకళ్ళం నేర్పితే వచ్చేది కాదు. ఇంగితం వుండాలి''

''బుద్ధి వచ్చింది, ఇంకెప్పుడూ నీతో ఏ పార్టీ లకీ రాను. నువ్వు మనిషిని బతకనివ్వవు. మాట్లా డినా తప్పే, మౌనంగా వున్నా తప్పే. నవ్వినా తప్పే, నవ్వకపోయినా తప్పే'' అంది ఆమె రుద్ధ మైన కంఠంతో.

''ఇప్పుడు ఏమయిందనీ ఏడుస్తున్నావు! సభ్యత ఎరిగి ప్రవర్తించమనటమూ తప్పే?''

''ఓహో, ఏడవటం కూడా తప్పే కాబోలు. ఏడవను, నవ్వను. క్షమించు''

★★★

రాత్రి భోజనాలయ్యాక, అలసిపోయి మంచం మీద ఒరిగిపోయింది రేఖ. లెక్కలన్నీ చూసుకుని, గుణించుకుని, చివరకు సంతృప్తి పడి భార్యపక్కన మంచమెక్కాడు రాజారావు. ఆమె అతన్ని పట్టిం చుకోకుండా నిద్రకుపక్రమించింది. భార్య ఇచ్చిన డబ్బు, పెట్టిన భోజనం అతనికి సంతృప్తిని చ్చాయి. మరో కోరిక కలిగింది. ఆమె భుజంమీద చెయ్యేసి కుదిపాడు.

''నన్ను పడుకోనీ, నా ఒళ్ళు అలసిపోయింది''

''నువ్వే కాదు, నేనూ ఆఫీసులో అలసి పోయొ చ్చాను''

''నాది డబల్ చాకిరీ-ఆఫీసూ, ఇల్లూ. నీతో వాదించే ఓపిక లేదు. నన్ను నిద్రపోనీ''

అతనికి ఆమె అభ్యర్థనలు వినే ఓపికలేదు ఎప్పుడూ. ఆమెనతను తనవేపు గుంజాడు.

''ఓసారి చెప్తే అర్థం కాదా?'' అని ఆమె అతని చేతుల్ని విసిరికొట్టి పక్కకు తిరిగి పడుకుంది.

''ఏవిటే అర్థమయేది! మొగుడి కోర్కె తీర్చడం పెళ్ళాం బాధ్యత''

''ఈ బాధ్యతలన్నీ నెరవేర్చే ఓర్పు నాకులేదు. నావ్వ కాని బాధ్యతల నుండి తప్పుకోవాలనుకుం టున్నాను''

''అంటే నాకు విడాకులిచ్చి ఇంకోణ్ణి కట్టుకో వాలనుకుంటున్నావా? ఓసారి ఓ మొగాడు వాడు కున్న దాన్ని మరొకడెవడే పెళ్ళి చేసుకునేది? కన్యాత్వం పోయినదాన్ని ఎవడూ చేసుకోడు. నేను తప్ప నీకే జీవితంలో మరి గత్యంతరం లేదు''

ఆ మాటతో ఆమెకు కోపం వచ్చింది. అప్పటి దాకా మనసులో అస్పష్టంగా వున్న భావన రుపుది ద్దుకుంది. ఆమె లేచి కూర్చుంది.

''నాకు కన్యాత్వం పోయిందా? నీకు బ్రహ్మ చారిత్వం మిగిలి వుందా? స్త్రీ పురుషుల కలయిక వల్ల పోయేదేమైనా వుంటే ఇద్దరికీ పోతుంది. స్త్రీకే కాదు. అదేదో గొప్ప భావనని నీతోటి సంప్రదాయ బడుద్ధాయిలనుకోవచ్చు. ఐ డోంట్ ఎటాచ్ ఎనీ ఇంపార్టెన్స్ టు ఎ ఫూలిష్ ఐడియా లైక్ వర్జినిటీ''

''తప్పుడు ముం...! ఎంత ధైర్యం. చెడిపో యిన దానివని మొగుడి ముఖానే కూస్తావా? నీకు విడాకులిచ్చేస్తాను...''

''పోరా, ఆ ఇచ్చేదేదో నేనే ఇస్తాను. నీ దోపిడీ ఇంక నేను సహించలేను. నా డబ్బు తిన్నావు. అరవ చాకిరీ చేయించుకున్నావు. నువ్వు నన్ను బతకని వ్వవు, చావనివ్వవు, మాట్లాడనివ్వవు, మౌనంగా వుండనివ్వవు, నవ్వనివ్వవు, ఏడ్వనివ్వవు. నీక్కా వాల్సింది భార్యకాదు, బానిస. ఇంక నేను ఈ జైల్లో వుండను. నేను వెళ్తున్నాను. నీ చావు నువ్వు చావు. తల్లికే సాయం చెయ్యని వెధవ్వు, పెళ్ళానికి చేస్తా వని ఆశించటం నేను చేసిన పెద్ద పొరపాటు. మరో మాట, కన్యాత్వం అన్నది మనస్సుకు సంబంధిం చింది కానీ శరీరానికి సంబంధించింది కాదు. నాలో మొగుడన్న భావన ఏనాడూ కలిగించని నువ్వు, మానసికంగా నన్ను నీలో లయించుకోని నువ్వు నానుండి పొందినదేం లేదు, నేను పోగొట్టు కున్నదీ ఏం లేదు.మొదటి రాత్రి నుండి ఇప్పటి దాకా ప్రతి రాత్రీ అక్కర తీర్చుకుని లేచిపోయేవు నువ్వు. సో..ఐయామ్ స్టిల్ ఎ వర్జిన్. గుడ్ బై''

మంచం మీద నుండి లేచి ఆమె చకచకా నడుస్తూ ఇంటి తలుపు తెరిచింది. ఫ్లాటు మెట్లు గబగబా దిగింది.

ఆమె అలా ప్రవర్తించగలదని ఊహిం చని రాజారావు అప్రతిభుడై చూస్తూ నిలబడి వుండిపోయాడు కానీ, ఆమెని ఆపే ప్రయత్నం చెయ్యలేదు.

తాముంటున్న అపార్ట్‌మెంట్స్ దాటి బయట వీధిలోకి వచ్చిన ఆమె స్వేచ్ఛగా గాలి పీల్చింది. వీధి దీపాల అస్పష్టమైన కాంతిలో పుట్టింటివైపు నడవ సాగింది రేఖ.

**-వచ్చేవారం 'లేచిపోయింది'**

★

